

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 217 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం, 07, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మహిళా సింహం.. మహా పవర్‌ఫుల్ !










డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొట్టమొదటి మహిళా సీపి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ తొలి మహిళా పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్వేతా రెడ్డి ఐపీఎస్‌పై ప్రజల్లో, పోలీసు వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, భూకబ్జాల నియంత్రణ, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల అరికట్టడంలో ఆమె సమర్థవంతమైన చర్యలు తీసుకుంటారనే విశ్వాసం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు చేరువైన పోలీసింగ్‌ను అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవనాన్ని ఆమె హయాంలో ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

వరంగల్ నూతన పోలీస్ కమిషనరేట్ మోక్షం ఎప్పుడు !

రెండవ అతిపెద్ద నగరానికి రక్షణగా నిలువనున్న సీపి శ్వేతా రెడ్డి ఐపీఎస్

సిపి శ్వేతా రెడ్డి ట్రాక్ రికార్డ్ అత్యంత అద్భుతం

సాంకేతిక పరిజ్ఞానంలో సీపి శ్వేతా రెడ్డికి తిరుగులేదు

సిపి శ్వేతా రెడ్డి బాధ్యతలు స్వీకరించగానే ఉలిక్కిపడ్డ అరాచక శక్తులు

శాంతి భద్రతల రక్షణలో ఎక్కడ నిర్లక్ష్యం వహించిన దాఖలాలు లేవు

మహిళా ఆఫీసర్లలో ప్రతిచోట మరువలేని సేవలు అందించిన చరిత్ర తన సొంతం

సొంత శాఖ పైనే కాకుండా ఇతర శాఖల పైన కూడా తన ప్రభావం చూపగలరు

వరంగల్ రాజకీయాలకు దీటైన అధికారిని లభించారని ప్రజలు భావిస్తున్నారు

అక్రమార్కులపై ఉక్కుపాదం మోపడానికి రంగం సిద్ధమవుతుంది

భూకబ్జాదారుల భరతం పట్టడం కాయం

డాక్టర్ బరిగెల శివ

## వరంగల్ అడ్మిన్ డీసీపీ రాయల ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ టీవీ సేవలను అభినందించిన అడ్మిన్ డీసీపీ యువత లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపు

7




## పర్యాటక అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణను అగ్రశ్రేణి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం

ఎకో టూరిజం, అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం

తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

వికారాబాద్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆదేశం

గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం



2

## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్

ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు



7

## వరంగల్ ప్రజలకు వరంలా దొరికిన మహిళ ఐపీఎస్ అధికారి

వరంగల్ సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్

ప్రజలను రక్షించడంలో అపారమైన శక్తి సామర్థ్యం కనపరచగలరు

శాంతి భద్రతలను కాపాడడంలో తనకు తనే సాటి

మహిళా సిపీగా వారం రోజుల్లోనే తన మార్కు చూపిస్తున్నారు

పోరాటాల గడ్డలో రాణి రుద్రమ రూపం దాల్చనున్నారు

మంచికి మంచి చెడుకు చెడు ఎక్కడ తగ్గని మహిళా సీపి పరిపాలన

సిపి శ్వేతా రెడ్డి ఐపీఎస్ ను కలిసిన ప్రత్యేక సందర్భంలో డాక్టర్ బరిగెల శివ

7



# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలీకరణను గడువులోగా పూర్తి చేయాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**హన్మకొండ, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు)తో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను ఓటర్ల నుంచి తిరిగి సేకరించి, అందులోని వివరాలను బీఎల్ఓల ద్వారా యాప్‌లో డిజిటలీకరించాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటివరకు 97 శాతం పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమ్యూనిటీ హాళ్లు, ఉద్యానవనాలు, అవసరమైన ఇతర ప్రాంతాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు డిజిటలీకరణ ప్రక్రియ 4.74 శాతం పూర్తయిందని, ఈ నెల 20వ తేదీలోపు డిజిటలీకరణ పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల నుంచి ఫారాల సేకరణ, డిజిటలీకరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి గురువారం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, బూత్ స్థాయి ప్రతినిధుల సహకారం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఫారాల సేకరణ పురోగతి తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అదనపు సహాయకులను నియమించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, శిక్షణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

**తెలంగాణను అగ్రశ్రేణి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం**

**ఎకో టూరిజం, అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం**

**తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ**

**వికారాబాద్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆదేశం**

**గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం**




**హైదరాబాద్, జులై 6 (జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పర్యాటక శాఖ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని అటవీశాఖ భూములను పర్యాటక శాఖతో సమన్వయం చేసి ఎకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, తారామతి బారాదరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. దుర్గం చెరువును పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు మంజీరా, దిల్‌కుషా అతిథి గృహాలను ఆధునికీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎం పేర్కొన్నారు. వికారాబాద్‌లోని శ్రీ వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసి యాదాద్రి తరహాలో దేవస్థానానికి పాలక మండలిని ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలో అర్బన్ ఫారెస్ట్ నమూనాలో ఎకో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి, వాటి అమలుకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. అలాగే పురానాపూల్ వంటి చారిత్రక వారసత్వ కట్టడాలను సంరక్షించి పర్యాటక ఆకర్షణలుగా తీర్చిదిద్దాలని సూచించారు. అవసరమైతే ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించి పర్యాటకులకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులకు తెలిపారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాట్లను ఇప్పటి నుంచే ప్రారంభించాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఉన్నతస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా "సింహం" మహా పవర్‌ఫుల్

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొట్టమొదటి మహిళా సీపి**

**వరంగల్ నూతన పోలీస్ కమిషనరేట్ మోక్షం ఎప్పుడు !**

**రెండవ అతిపెద్ద నగరానికి రక్షణగా నిలువనున్న సీపి శ్వేతా రెడ్డి ఐపీఎస్**

**సిపి శ్వేతా రెడ్డి ట్రాక్ రికార్డ్ అత్యంత అద్భుతం**

**సాంకేతిక పరిజ్ఞానంలో సీపి శ్వేతా రెడ్డికి తిరుగులేదు**

**సిపి శ్వేతా రెడ్డి బాధ్యతలు స్వీకరించగానే ఉలిక్కిపడ్డ అరాచక శక్తులు**

**శాంతి భద్రతల రక్షణలో ఎక్కడ నిర్లక్ష్యం వహించిన దాఖలాలు లేవు**

**మహిళా ఆఫీసర్లలో ప్రతిచోట మరువలేని సేవలు అందించిన చరిత్ర తన సొంతం**

**సొంత శాఖ పైనే కాకుండా ఇతర శాఖల పైన కూడా తన ప్రభావం చూపగలరు**

**వరంగల్ రాజకీయాలకు దీటైన అధికారిని లభించారని ప్రజలు భావిస్తున్నారు**

**అక్రమార్కులపై ఉక్కుపాదం మోపడానికి రంగం సిద్ధమవుతుంది**

**భూకబ్జాదారుల భరతం పట్టడం కాయం**

**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తొలి మహిళా సిపీగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి ఐపీఎస్ అత్యంత శక్తివంతమైన మహిళా అధికారిగా రాష్ట్ర ప్రజలకు సుపరిచితురాలని డాక్టర్ బరిగెల శివ గర్వపడ్డారు. వరంగల్ రాజకీయాలంటేనే ప్రత్యేకమైన ఆధిపత్య పోరుతో కూడుకొని ఉంటాయని తెలిసినప్పటికిని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి డిజిపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహిళా అధికారితో పోలీస్ కమిషనరేట్ అధికార పదవిని భర్తీ చేసి వరంగల్ ప్రజలకు రక్షణ వలయంగా నిలవడానికి దోహదబడినారని స్పష్టంగా తెలియ వస్తుందన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగించే ఎంతటి వ్యక్తులనైనా ఎంతటి శక్తులనైనా సునాయాసంగా అరికడుతూ పరిపాలించగల శక్తివంతమైన పరిజ్ఞానం కలిగిన మహిళ ఉన్నత అధికారిగా సిపి శ్వేతా రెడ్డి ఇప్పటికే తన ప్రతిభను ఎంతో గర్వంగా నిరూపించుకోగలిగినారని అలాంటి పరిపాలననే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించడానికి సంసిద్ధంగా ఉన్నట్లుగా ఇప్పటికే పోలీస్ అధికార వర్గాల్లో తీవ్రమైన చర్చ నడుస్తుందని విశ్వాసనీయ సమాచారంగా భావించాల్సి ఉందన్నారు. శాంతి భద్రతల విషయంలో గానీ అధికార కార్యాలయాలు నిర్వహిస్తున్న దుర్వినియోగ విధుల విషయంలో గానీ ప్రజలకు సేవ చేసే విషయాల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని కఠినంగా వ్యవహరించడంలో ఎక్కడ వెనుకాడబోని మహిళా ఉన్నత అధికారిగా తనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లుగా వరంగల్ ప్రజలు ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన అవగాహనకు వచ్చారన్నది వాస్తవమన్నారు. వరంగల్ మహానగరంలో భయంకరమైన సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని రాజకీయ వర్గపోరు మధ్య నలిగిపోయిన శాంతి భద్రతలను వెతికి పట్టి పరిరక్షించడం కోసం సిపి శ్వేతా రెడ్డి తన ప్రత్యేకతను చాటగలరని రాజకీయ వర్గాలే కాకుండా ప్రజాస్వామ్య వర్గాలు ప్రజా సంఘాలు తీవ్రంగా చర్చించుకున్నట్లుగా తెలుస్తుందన్నారు. అధికార వర్గం ప్రతిపక్ష వర్గం అనే భేదం లేకుండా శాంతి భద్రతల రక్షణ విషయంలో వరంగల్ పోలీసు వ్యవస్థను పటిష్ట పరచడం కోసం ఎక్కడ అన్ని విధాల సూచనలు అందిస్తూ తన అధికారత్వాన్ని ప్రదర్శించగలరనే నమ్మకాన్ని విశ్వాసాన్ని ప్రజల్లో కనపరచడం కోసం తాను నిర్వహించబోయే దృఢమైన పరిపాలనే వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పబోతుందని భావించాల్సి ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రధానమైన సమస్యలు మొదటిది భూకబ్జాలు రెండవది ప్రజారక్షణలో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని వాటిపై నూతన సిపి ప్రత్యేకమైన నిఘా వేస్తున్నట్లు పోలీసు వర్గాల్లో చర్చ నడుస్తుందన్నారు. మహానగర ట్రాఫిక్ విభాగాన్ని ప్రత్యేకమైన పద్ధతిలో వినియోగించుకోవడానికి నూతన సిపి పరిపూర్ణమైన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నట్లు వరంగల్ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజకీయ వర్గాల మధ్య జరుగుతున్న వైరుధ్యాలతో మతవిద్వేషాలు రెచ్చగొట్టబడుతూ ప్రజాసంఘాలు చీల్చబడుతున్నాయని ప్రతిష్టాత్మకమైన శాంతి భద్రతల రక్షణలో భాగంగా సర్వ మతాలకు సమానత్వ మైన ప్రాధాన్యతనివ్వడం కోసం సిపి ప్రత్యేక కార్యాచరణలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు పోలీసు వర్గాల్లో ఉన్నతమైన చర్చ సాగుతుందని అన్నారు. రోజుల వ్యవధిలోనే పోలీస్ ఉన్నతాధికారులే సిపి శ్వేతా రెడ్డి మహా పవర్ఫుల్ అంటూ సంబంధిత అధికారులతో సంభాషించుకుంటున్నట్లు తెలుస్తుండగా అట్టి విషయాలను బట్టి చూస్తే వరంగల్ ప్రజలకు శాంతిభద్రతలకు డోకా ఉండదని భావించాల్సి ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను నిజాయితీ గలిగిన సేవలను లోతైన సేవలను ఏ విధంగా అందించాలో తన సొంత పరిజ్ఞానంతో పాటు తన పరిపాలన అనుభవాన్ని కలుపుకొని పోలీస్ శాఖను ప్రజలకు అత్యంత దగ్గర అయ్యే విధంగా శ్రేష్టమైన ప్రత్యేకతను కనపరుస్తూ సామాన్య ప్రజలకు పేద ప్రజలకు పోలీసు వ్యవస్థ నిజాయితీగా పని చేయగలిగితే ప్రజలు పోలీస్ వ్యవస్థ పై ఎంత బలమైన నమ్మకాన్ని పెంచుకోగలరో నూతన సిపి వాటన్నింటిని చేసి నిరూపించడానికి సంసిద్ధులై ఉన్నారని వరంగల్ పేద ప్రజలు అలాంటి సేవల కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్లుగా ఉన్నారని తెలిపారు. 2016 ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ గా మార్చబడగా అప్పటినుండి ఇప్పటివరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణం కొరకు 2017లో శంకుస్థాపన జరగగా భవనం పూర్తయి నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిపి శ్వేతా రెడ్డి ఐపీఎస్ తన హాయంలో ఎలాగైనా నూతన భవనంలో పోలీస్ కమిషనరేట్ సేవలు అందించబడడానికి దోహదపడగలరని వరంగల్ ప్రజలతో పాటు వరంగల్ మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

**ఉద్యమ సామర్థ్యానికి దీటైన ఉన్నత అధికారిని..**

తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్థానాన్ని గురించి ప్రత్యేకించి ప్రస్తావించాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రెండవ రాజధానిగా ప్రధాన నగరంగా ముద్ర వేసుకొని ఉద్యమాలతో పోరాటాలతో నిండుకొనిన ఓరుగల్లును రాణి రుద్రమదేవి లాంటి మహిళా ఉద్యమకారులు వరంగల్ జిల్లాను ఉమ్మడి రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన విధంగా సిపి శ్వేతా రెడ్డి ఐపీఎస్ వరంగల్ ప్రజల గుండెల్లో సుస్థిరమైన ముద్రను వేసుకోవడం కోసం ఉన్నతమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారని వరంగల్ ప్రజలు భావిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు భద్రతను కల్పించే విషయంలో అసాంఘిక శక్తులపై ఆకతాయిలైన యువతపై ఉక్కు పాదం మోపబోతున్నారని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఆయా సమావేశాలలో ఒక పార్టీపై మరొక పార్టీ తీవ్రమైన వ్యతిరేకతను కనపరుస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేయబోతున్న సందర్భాల్లో వాటన్నిటిని నియంత్రించడానికి తన అనుభవాన్ని ఉన్నత స్థాయిలో కనపరచడం ద్వారా పోలీస్ శాఖను మెరుగైన విధంగా తీర్చిదిద్దడానికి సిద్ధపడుతున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యా వ్యవస్థ వైద్య వ్యవస్థ ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేయగలరని ఉన్నత అధికారులకు ఇప్పటికే బలమైన నమ్మకం ఏర్పడిందని తెలిపారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలనను చేసి నిరూపించగల సహసవంతమైన శాఖా పరమైన పరిపాలన అందించగలరని ప్రజలు అత్యంత విశ్వాసం కనపరుస్తున్నారని తెలిపారు. ముమ్మడి వరంగల్ జిల్లాను పట్టిపీడిస్తున్న దొంగతనాలు, సైబర్ క్రైమ్ నేరాలను నియంత్రించడానికి సిపి తన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సూచనలతో పోలీసు వ్యవస్థను ఎప్పటికప్పుడు సంసిద్ధం చేయడానికి పూర్తిస్థాయిగా సహకరిస్తూనే నేరాలను నియంత్రించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోబోతున్నట్లు పోలీస్ వర్గాల్లో బలమైన చర్చ సాగుతుందన్నారు. వరంగల్ ప్రజల మనోభావాలకు వరంగల్ ప్రజల ఉద్యమ భావాలకు వరంగల్ మేధావుల పరిజ్ఞానానికి ఏ మాత్రం తగ్గకుండా ప్రతి విషయంలో దీటైన సేవలను అందించడానికి తన ప్రత్యేకమైన మార్కును చూపించబోతున్నట్లు ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.

**రాజకీయ ఒత్తిళ్లు మధ్య ప్రజాసేవ..**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ ఉన్నత అధికారిపై రాజకీయ ఒత్తిళ్లు పై స్థాయిలో ఉంటాయన్నది వాస్తవమైనప్పటికీ,ప్రభుత్వం ప్రతిపక్షం ప్రతి సందర్భాల్లోనూ ప్రతి అసందర్భంలోనూ రాజకీయ ఒత్తిళ్లను ప్రదర్శించగలరని ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయ ఒత్తిళ్ళను ఎదుర్కొన్న విషయాలు వెల్లడిస్తున్నప్పటికీ నూతనంగా పోలీస్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన సిపి శ్వేతా రెడ్డి ఐపీఎస్ పై రాజకీయ వర్గాలు గాని ప్రతిపక్ష రాజకీయ వర్గాలు గాని రాజకీయ ఒత్తిళ్లు చేయలేరనే బలమైన విశ్వాసాన్ని ప్రజలు నమ్ముతుండగా,అసలు కైతే సిపి పై రాజకీయ ఒత్తిడి తేవడానికి రాజకీయ నాయకులు సాహసం చేయలేరు అనేది బలంగా నమ్మే విధంగా తన పరిపాలన విధానం,తను ఇతర ప్రాంతాలలో విధులు నిర్వహించిన పరిపాలన విధానాల అనుభవాలు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ నాయకులకే కాకుండా ప్రజలందరికీ స్పష్టంగా అర్థమవుతుందన్నారు. మొదటి మూడు రోజుల్లోనే ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ శాఖ వర్గాల్లో ప్రత్యేకమైన పవర్ఫుల్ మహిళా అధికారిగా ముద్ర వేసుకున్నారని పోలీస్ వర్గాలు ఎంత మెరుగ్గా పనిచేయాలో ఇప్పటికే ఒక ప్రత్యేకమైన నిర్ధారణకు వచ్చినట్లుగా సిపి ప్రత్యేకత తెలియజేస్తుందన్నారు. రాజకీయపరంగానే కాకుండా ప్రజాసేవపరంగా ఎన్నో రకమైన సమస్యలు ఎన్నో రకమైన రాజకీయ నిర్బంధాలు ఎన్నో రకమైన అల్లర్లు ఎన్నో రకమైన అలజడులు,ఎన్నో రకమైన రాజకీయపరమైన విభేదాలు ఉమ్మడి వరంగల్ జిల్లా శాంతి భద్రతలపై ఎక్కడలేని ప్రభావాన్ని చూపిస్తూ ఉంటుండగా మహిళా ఉన్నత అధికారినిగా తన శక్తివంతమైన సేవలను ఎంత చురుగ్గా ఎంత మెరుగ్గా ఎంత సాహసవంతంగా అందించగలరో వరంగల్ రాజకీయ నాయకులు వరంగల్ రాజకీయ ప్రజా ప్రతినిధులు అతి సమీపంగా చూడబోతున్నారని ఆశాభావం వ్యక్తపరిచారు. తన పరిపాలనలో భాగంగా ముందస్తుగా పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసుకుని పోలీసు విధులు ధైర్యంగా నిర్వహించబడుటకు ప్రజలకు కావాల్సినంత మెరుగైన సేవలు అందించడానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలకు అధికంగా వ్యాపార సంఘాలకు అతీతంగా ఉద్యమ సంఘాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా వరంగల్ శాంతిభద్రతల రక్షణ తన ధ్యేయంగా ముందుకు సాగబోతున్నారని మహిళ సింహం పై వరంగల్ ప్రజలు బోలెడు ఆశలు పెట్టుకున్నారని ఈ ప్రత్యేక సందర్భంలో గుర్తు చేశారు. సమస్య ఎంత పెద్దదైనా ఎంత జటిలమైనదైనా ఎంత కఠినమైనదైనా పరిష్కార మార్గాన్ని మాత్రం నిజాయితీగా కనపరచడానికి సిపి తమ ఉన్నతమైన భావాలను కనపరచగలరని వాటన్నిటిని వరంగల్ ప్రజలు ప్రత్యేక కోణంలో చూడగలరని అన్నారు. ఒకే ఒక్క ఉన్నతమైన మహిళా అధికారి దృఢమైన సంకల్పంతో పనిచేయగలిగితే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎంతటి సత్ఫలితాలను అందుకోగలమో వాటన్నింటినీ చేసి నిరూపించడానికి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలనలో మహిళా పోలీస్ ఉన్నతాధికారిణిగా వరంగల్ ప్రజల ప్రయోజనం మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర పోలీసు ఉన్నత వర్గాలు ఉమ్మడి వరంగల్ జిల్లా వైపు చూసే విధంగా వరంగల్ జిల్లాలో పోలీస్ వ్యవస్థ సిపి శ్వేతా రెడ్డి ఆధ్వర్యంలో బలమైన కోణంలో ముందుకు సాగబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆందోళన..

**జూలై 14న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు**

**కామారెడ్డి, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. ఈ విషయాన్ని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు వెల్లడించారు. కామారెడ్డిలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య అందించేందుకు అమలులోకి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు రూ.11 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తోందని, పలువురు తమ విద్యా సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఫీజుల చెల్లింపులో జాప్యం కారణంగా తెలంగాణ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రభుత్వం గతంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఆచరణలో పెట్టలేదని రాంబాబు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రైవేట్, బడ్జెట్ కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అధ్యాపకులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 14న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు పిలుపునిచ్చారు.



# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత






**హన్మకొండ,6 జూలై 2026 (జై భీమ్)**

ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్. శ్వేత ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్ను సందర్శించి స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు ప్రక్రియ, ప్రజలకు అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసిన అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించి, అవి ఎందుకు స్వాధీనం చేసుకున్నారనే అంశాలతో పాటు కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు నమోదులు, పెండింగ్ కేసులు, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకుని వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి రసీదు అందజేయాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదుల విషయంలో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే స్టేషన్ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించాలని, వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో దారా కవిత, నర్సింహరావు, సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శివకుమార్, హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సతీష్, పరుశరాములు, కిషోర్, సాయి దివ్య, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కేయూలో ప్రశాంతంగా కొనసాగుతున్న పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఇంటర్వ్యూలు




**హన్మకొండ, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుల నియామకానికి నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. సోమవారం ఇంగ్లీష్, కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ విభాగాలకు సంబంధించిన పార్ట్‌టైమ్ అధ్యాపకుల పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. విశ్వవిద్యాలయం రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్వ్యూలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతున్నాయని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. జూలై 8 వరకు ఇంటర్వ్యూల ప్రక్రియ కొనసాగనున్న నేపథ్యంలో అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అర్హత, ప్రతిభ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. పార్ట్‌టైమ్ అధ్యాపకుల నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, అన్ని విభాగాల ఇంటర్వ్యూలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జూలై 8 వరకు కొనసాగుతాయని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వెల్లడించారు.

## బీర్కూరు గురుకులంలో ఫుడ్ పాయిజనింగ్

### భోజనం వికటించి 17మంది విద్యార్థులకు అస్వస్థత

**నిజామాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్):**

బీర్కూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం రాత్రి భోజనం వికటించి 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే 108 అంబులెన్స్ లో బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాత్రి 12 మంది విద్యార్థులను ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. కాగా సోమవారం మరో ఐదుగురి విద్యార్థులను బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. 15 మంది విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని వారిని డిశ్చార్జ్ చేసినట్లు, మరో ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బీర్కూర్ మండల వైద్యాధికారిని శ్రీలేఖ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటలకు భోజనం చేయగా కొంతమంది విద్యార్థులకు వాంతులు, విరోచనాలు మొదలయ్యాయని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం ఉదయం బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ బాన్సువాడ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు.

## ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆందోళన..

### జులై 14న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు



**కామారెడ్డి, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. ఈ విషయాన్ని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు వెల్లడించారు. కామారెడ్డిలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య అందించేందుకు అమలులోకి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు రూ.11 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తోందని, పలువురు తమ విద్యా సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఫీజుల చెల్లింపులో జాప్యం కారణంగా తెలంగాణ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రభుత్వం గతంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఆచరణలో పెట్టలేదని రాంబాబు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రైవేట్, బడ్జెట్ కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అధ్యాపకులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 14న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు పిలుపునిచ్చారు.



## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### రాష్ట్రవ్యాప్తంగా 100 శాతం ఫారాల పంపిణీ పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి







**ములుగు, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నాటికి 100 శాతం పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేసి, అవసరమైతే మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై ఆర్‌పీ యాక్ట్ సెక్షన్--31 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఎలా పూరించాలో వివరించడంలో బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు అవసరమైన సహకారం అందించాలని, ఎన్నికల నమోదు అధికారులు వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరికి ఒకే ఎన్యుమరేషన్ ఫారం అందజేసి, అది పూర్తిగా పూరించి సంతకం చేసిన తర్వాత మాత్రమే తిరిగి స్వీకరించాలని స్పష్టం చేశారు. రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు ఫారాల పంపిణీలో పాల్గొనరాదని స్పష్టం చేశారు. అయితే ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్‌వోలకు సహకరించవచ్చని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే 98 శాతం పూర్తయిందని, మంగళవారం నాటికి 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 13.88 శాతం ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పనితీరు తక్కువగా ఉన్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు, వాలంటీర్ల సహకారంతో ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శకంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, ఏఈఆర్ఓ తహసీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సూపరింటెండెంట్ సలీంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్):**

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# రూ.13 కోట్లతో మడిపల్లి-ఎల్కతుర్తి బీటీ రోడ్డు పనులకు శ్రీకారం




**రహదారి నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన కనెక్టివిటీ - మంత్రి పొన్నం ప్రభాకర్**

**హన్మకొండ జిల్లా/ఎల్కతుర్తి, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి మండలం భవిష్యత్తులో మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారులే ప్రధాన ఆధారమని పేర్కొంటూ, మడిపల్లి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కుడా వైస్ చైర్‌పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీతో కలిసి మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రహదారి నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామాలకు మండల కేంద్రంతో మెరుగైన రవాణా అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. ఎల్కతుర్తిలో కోర్టు, విద్యుత్ ఉపకేంద్రం, తహసీల్దార్ కార్యాలయం వంటి కీలక ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కానుండటంతో మండలం అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణ అవసరాన్ని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకుల విజ్ఞప్తి మేరకు ఈ అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా సీపీవో అజిత్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎల్కతుర్తి--దామెర ప్రధాన రహదారిని మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎల్కతుర్తి సర్పంచ్ లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, ఉప సర్పంచ్ రాజు, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, తహసీల్దార్ ప్రసాదరావు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకరికి జైలు.. 17 మందికి జరిమానా




**వరంగల్, 6 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 18 మంది వాహనదారులను సోమవారం న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష విధించగా, మరో 17 మందికి మొత్తం రూ.14,500 జరిమానా విధించారు. గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి, ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులను గౌరవ మేజిస్ట్రేట్ రాజ్ నిధి విచారించారు. విచారణ అనంతరం నెక్కొండకు చెందిన అంగోత్ నవీన్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ హుజురాబాద్ సబ్ జైలుకు తరలించాలని ఆదేశించారు. మిగిలిన 17 మంది నిందితులకు జరిమానా విధించారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో ఆరుగురు వాహనదారులకు రూ.2,400 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# ప్రత్యేక తెలంగాణ కోసం గళమెత్తిన నాయకుడు ప్రణయన్న: దాస్యం వినయ్ భాస్కర్

**ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం ముందుకెళ్తాం**
**జయంతి, వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**




**హన్మకొండ, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లాలో పలుచోట్ల నివాళి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రణయ్ భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రారంభమైన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని నినాదాలు చేశారు. అనంతరం వడ్డేపల్లిలోని ఆయన నివాసం, కుమార్‌పల్లి మార్కెట్, పద్మాక్షమ్మ గుట్ట లెప్రసీ కాలనీ, ఫాతిమానగర్ సమీపంలోని హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ్, ప్రణయ్ పార్క్‌లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పేదలకు పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడు దాస్యం ప్రణయ్ భాస్కర్ అని కొనియాడారు. తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసెంబ్లీ వేదికగా గళమెత్తిన నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రణయ్ భాస్కర్ చేసిన సేవలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం పలుమార్లు ప్రశంసించారని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రణయ్ భాస్కర్ చూపిన మార్గంలోనే తాము నడుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనుకాడకుండా పోరాటం చేశామని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దాస్యం ప్రణయ్ భాస్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# నాలా అనుమతులకు లంచం.. ఏసీబీ వలలో చేర్యాల తహసీల్దార్



**చేర్యాల, జూలై 6 (జై భీమ్ న్యూస్)**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తహసీల్దార్ కొర్ర దిలీప్ నాయక్ రూ.70 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఏసీబీ తెలిపిన వివరాల ప్రకారం, నాగపురి గ్రామానికి చెందిన 30 గుంటల భూమికి సంబంధించిన 11 నాలా కన్వర్షన్ దరఖాస్తులను ప్రాసెస్ చేసి అనుమతులు మంజూరు చేయడానికి తహసీల్దార్ ఫిర్యాదుదారుడి నుంచి రూ.70 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చుపన్ని, చేర్యాల తహసీల్దార్ కార్యాలయంలోనే రూ.70 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో కొర్ర దిలీప్ నాయక్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం లంచం నగదును స్వాధీనం చేసుకుని సంబంధిత రికార్డులను పరిశీలించారు. నిందితుడిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఆయనను ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ 9440446106కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# విద్య హక్కు పరిరక్షణకు పోరాటం.. జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

**ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతమే లక్ష్యం.. బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల పిలుపు**

**హన్మకొండ, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించి బలోపేతం చేయాలని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ, ఏబీఎస్ఎఫ్, డీఎస్ఏ, ఎంఎస్ఎఫ్, వీసీకే విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా వడుప్స్ ప్రతినిధులను కలిసి బంద్‌కు మద్దతు తెలపాలని, ఉద్యమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలు, విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి కారణాలతో వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడడం, విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన విద్యా హక్కును పరిరక్షించడం లక్ష్యంగానే రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. అదేవిధంగా కేజీ నుంచి పీజీ వరకు ప్రతి విద్యార్థికి ఉచిత విద్యను అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థలు, ప్రభుత్వ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని కోరారు. జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు దుర్గం సారయ్య, మంద నరేష్, బొచ్చు తిరుపతి, కామగోని శ్రావణ్, అంబాల అనిల్, ఉప్పుల శివ, కుమ్మరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ, 6 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

భారత మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాబు క్యాంప్‌లో ఉన్న డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కులరహిత సమాజ స్థాపన, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భారత రాజకీయ చరిత్రలో ఆదర్శవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించిన ఆయన, సుదీర్ఘకాలం పాటు కేంద్ర ప్రభుత్వంలో వివిధ కీలక శాఖలకు మంత్రిగా పనిచేస్తూ దేశాభివృద్ధికి విశేష సేవలందించారని తెలిపారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతన చట్టం, ఉద్యోగుల బీమా పథకం, భవిష్యనిధి వంటి విప్లవాత్మక సంక్షేమ విధానాలకు బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. అలాగే దేశం తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నాయకత్వం వహించి, వ్యవసాయ ఉత్పత్తిని పెంచి దేశాన్ని ఆహార ధాన్యాల్లో స్వయం సమృద్ధి వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని ప్రశంసించారు. డా. బాబూ జగ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, దేశ సమగ్రత, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన జాతీయ నాయకుడని పేర్కొన్నారు. తరతరాలుగా సామాజిక,



ఆర్థిక వివక్షకు గురవుతున్న దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయ సాధన దిశగా అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**
**వచ్చే వారంలోగా పెండింగ్ వినతులన్నీ పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు - ప్రజావాణిలో 263 అర్జీల స్వీకరణ**

**హన్మకొండ, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. ప్రజలకు సమయానుకూలంగా న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్జీని వచ్చే సోమవారం నాటికి తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ప్రతి అర్జీని ఓర్పుగా ఆలకించి, సమస్యల స్వభావాన్ని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో గత సోమవారం వరకు నమోదైన పెండింగ్ అర్జీలను శాఖలవారీగా సమీక్షించిన కలెక్టర్, నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరించని అధికారులపై బాధ్యత నిర్ధారణతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు తమకు కేటాయించిన గురుకుల విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో దోమల నివారణ కోసం తలుపులు, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టి, రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వ నమోదుతో హనుమకొండ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్, సంక్షేమం, వైద్య ఆరోగ్యం, మత్స్యశాఖ, గురుకులాలు, విద్య, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 263 అర్జీలు అందాయి. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో మండల తహసీల్దార్లకు కూడా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శేషాద్రి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## బాబు జగజీవన్ రామ్ ఆశయాలు ఆదర్శనీయం: కేయూ రిజిస్ట్రార్






**హన్మకొండ, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో బాబు జగజీవన్ రామ్ 40వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశం గర్వించదగ్గ మహానేత, అలుపెరగని శ్రామికుడు, నిరంతరం ప్రజా సేవకు అంకితమైన నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ ఎ. రాజు అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియం సమీపంలో నిర్వహించిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, బాబు జగజీవన్ రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సేవ పట్ల ఆయన చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఎస్సీ/ఎస్టీ సంఘం నాయకులు ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఆచార్య పి. మల్లారెడ్డి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగజీవన్ రామ్‌కు ఘన నివాళులర్పించారు.

## మీడియా పాయింట్ అధ్యక్షులు ఎ. సదానందంకు ఘన సన్మానం




**హసన్‌పర్తి, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ (పెద్ద చెరువు కట్ట వాకర్స్) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎ. (ఎలుక రాజు) సదానందం, అలాగే హసన్‌పర్తి చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మాటేటి భాస్కర్లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరెల్లి వెంకటస్వామి, కార్యదర్శి పరుష సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కోశాధికారి కోడెల మురళితో పాటు అసోసియేషన్ సభ్యులు దాడి సాంబయ్య, జ్ఞానేశ్వర్, జన్ను రవి, గరిగే వెంకటేశ్వర్లు, కోడెల రాజు, తాళ్లపల్లి మధు, పోలం కుమార్, ఎలక్ట్రీషన్ వెంకన్న, ఎస్టీ సాంబయ్య, ఎడ్ల సుధాకర్, వెలిగేటి విజేందర్ రెడ్డి, చీరాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎ. సదానందం మాట్లాడుతూ హసన్‌పర్తి వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సన్మాన గ్రహీతలు ఎ. సదానందం, మాటేటి భాస్కర్లు తమపై చూపిన అభిమానానికి హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంటింటికీ అవగాహన... 1వ డివిజన్‌లో చిర్ర రాము గౌడ్ ప్రచారం

**వర్ధన్నపేట, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చురుకుగా పాల్గొంటున్నారు. గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం 1వ డివిజన్ ముచ్చర్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాము గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలంటే ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. బీఎల్‌వోలు అందజేస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల్లో ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఫారాలను తిరిగి సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఓటరు తమ వివరాలను ధృవీకరించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఇంటికి, ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు తాను, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) నిరంతరం కృషి చేస్తున్నట్లు చిర్ర రాము గౌడ్ పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాసన్‌పర్తి మండల రెవెన్యూ అధికారులు సతీష్, లోకేష్, బీఎల్‌వోలు కె. దివ్యారాణి, ఎం. సరిత, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు మట్టెడ భరత్, చిర్ర సంపత్, మట్టెడ శ్రవణ్, కరుణాకర్, జగన్, గుడికందుల సంపత్, కునమల్ల శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటాలి..

**వరంగల్ కమిషనరేట్ జట్టుకు సీపీ ఎన్. శ్వేత శుభాకాంక్షలు**



**వరంగల్, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పాల్గొనేందుకు బయలుదేరుతున్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులను కమిషనర్ అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా క్రీడాకారులు తమ ప్రతిభతో మెరిసి పతకాలను సాధించి వరంగల్ కమిషనరేట్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్న కమిషనర్, ప్రతి క్రీడాకారుడు పూర్తి అంకితభావంతో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీలు నాగయ్య, సురేంద్ర, ఆర్ఐ స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్ఎస్ఐ శ్రవణ్‌తో పాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఐనవోలు మండల కేంద్రంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఏ) కు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ కిట్లను అందజేశారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,బూత్ స్థాయిలో చేపట్టాల్సిన బాధ్యతలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఎస్ఐఆర్ విధివిధానాలు,ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,బిఎల్ఏ ల బాధ్యతలు మరియు చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్ర అవగాహన కల్పించారు.ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఒక్క ఓటు కూడా మినహాయింపు కాకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.అనంతరం ఐనవోలు గ్రామాల్లో కొనసాగుతున్న సర్ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్,దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలేపెల్లి శంకర్ రెడ్డి, జెబిఎం హన్మకొండ జిల్లా చైర్మెన్ రుగ్వేద్ రెడ్డి,యూత్ అధ్యక్షుకు కత్తి సుధీర్ గౌడ్,మాజీ యూత్ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,సర్పంచులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమం కోసం నిరంతర కృషి.. ఆకుల నరసన్నకు టీఎన్‌జీఓస్ ఘన సన్మానం



**కరీంనగర్, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్న కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న సేవలను టీఎన్‌జీఓస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రశంసించారు. సోమవారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో ఆకుల నరసన్నకు ఘన సన్మానం నిర్వహించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న నాయకుడు ఆకుల నరసన్న అని కొనియాడారు. రైతుల కష్టసుఖాలను అర్థం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న నరసన్నకు మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు రావడం రైతు సమాజానికి ఎంతో మేలు చేస్తోందని అభిప్రాయపడ్డారు. సన్మానానికి స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ, తనను ఘనంగా సత్కరించిన టీఎన్‌జీఓస్ రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధి కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తానని, రైతుల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అలాగే మార్కెట్ యార్డులో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా టీఎన్‌జీఓస్ నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంజాల శ్రీనివాస్, బోనాల శ్రీనివాస్, ఖాజా, శంకర్, తల్లపల్లి రాజు, కంకయ్య, సంపత్, భూమయ్య, మాలతి, టీఎన్‌జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, సెంట్రల్ యూనియన్ కార్యదర్శులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్వీందర్ సింగ్, జిల్లా యూనియన్ కోశాధికారి కిరణ్ కుమార్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు రాజేష్ భారద్వాజ్, క్లాస్-4 జిల్లా అధ్యక్షుడు రామస్వామి, టీఎన్‌జీఓస్ నాయకులు, ఉద్యోగులు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విద్యార్థుల హాజరు పెంచాలి: ఎంఈవో శ్రీనివాస్





## ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు

**హసన్‌పర్తి, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి, ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్య అందించే దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) ఎ. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో హసన్‌పర్తి బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతి, విద్యార్థుల నమోదు, హాజరు శాతం, అభ్యాస ఫలితాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాలల నిర్వహణ, పరిశుభ్రత, మౌలిక వసతులు, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించాలని, పూర్వ ప్రాథమిక విద్యను సమర్థవంతంగా అమలు చేస్తూ కొత్త విద్యార్థుల నమోదును పెంచేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, డ్రాప్‌ఔట్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరగతి గది బోధనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేసి, అవసరమైన వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. ఈ నెలలో నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎన్, లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా బేస్‌లైన్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, వాటి ఫలితాల ఆధారంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని విశ్లేషించి బోధనా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. సంసిద్ధత పాఠాలను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను పెంపొందించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి మౌలిక వసతుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఆహార భద్రతకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పాఠశాల ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంఈవో శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుమాదేవి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మండలంలోని సీఆర్పీలు కన్నెబోయిన రమేష్, రాజ్ కుమార్, రాజు, రజని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**వరంగల్, 6 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ప్రజావాణి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి మొత్తం 211 దరఖాస్తులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు 67, మున్సిపాలిటీకి 55, హౌసింగ్ శాఖకు 29, ఇతర శాఖలకు 60 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని వెంటనే సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వారపు ప్రజావాణిలో ముఖ్యంగా రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ సంబంధిత సమస్యలపై ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపిస్తూ, అర్హులైన ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్, రామ్‌రెడ్డి, విజయలక్ష్మి, నాగ పద్మజ, ప్రకాష్, పుష్పలత, ఇతర జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాలు

### ఎపి లక్ష్యం ఇదేనని వెల్లడించిన మంత్రి లోకేశ్

అమరావతి,జూలై6(జై భీమ్ న్యూస్): ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సోమవారం దక్షిణ కొరియాలో సియోల్ బిజినెస్ ఏజెన్సీ కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని మాట్లాడారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లోకి కొరియన్ స్టార్టప్‌లకు ఆహ్వానం పలికారు. భారతదేశ ఏఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. అమరావతి కేంద్రంగా ఆర్టీఐహెచ్.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, అనంతపురంలో ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటికే 2,500కు పైగా స్టార్టప్‌లకు ఆర్టీఐహెచ్ మద్దతు ఇచ్చిందని వివరించారు. 5,200 మందికి పైగా వ్యవస్థాపకులకు ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యం కల్పించిందని వెల్లడించారు. స్టార్టప్‌లకు సీడ్ ఫండ్, డీప్ టెక్ గ్రాంట్లు, పెట్టుబడి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భాగస్వామ్యంతో డీప్ టెక్ ఏంజెల్ ఫండ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇండియా-కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు కలిసి పనిచేద్దామని మంత్రి లోకేశ్ సూచించారు. కొరియన్ కంపెనీల కోసం ప్రత్యేక 'కొరియా డెస్క్' ఏర్పాటుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. ఆంధప్రదేశ్ స్టార్టప్‌లకు కొరియా మార్కెట్.. కొరియా స్టార్టప్‌లకు భారత్ మార్కెట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. లాజిస్టిక్స్, ఫిన్‌టెక్, డీప్‌టెక్, అడ్వాన్స్‌డ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. అమరావతిలో దేశ తొలి క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీలో 133 క్యూబిట్ ఎఃఓ క్వాంటం సిస్టమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌తో స్టార్టప్‌లకు భారీ కంప్యూటింగ్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

## బహ్రాయిన్‌లో నిజామాబాద్ వాసి మృతి

### బీచ్‌లో ప్రమాదవశాత్తు దుర్మరణం

నిజామాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్): బహ్రెయిన్‌లో విషాదం నెలకొంది. దుర్రత్ అల్ బహ్రెయిన్ సముద్ర తీరంలో నీటిలో మునిగి తెలంగాణ వాసి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని నిజామాబాద్ జిల్లాకు చెందిన తోట శ్రీనివాస్‌గా గుర్తించారు. అతను బహ్రెయిన్‌లోని ఏఎంసీ సంస్థలో ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఆపరేటర్‌గా 2019 నవంబర్ 26వ తేదీ నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో తాజాగా సముద్ర తీరానికి వెళ్లిన అతను ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోయాడు. దీనిపై సమాచారం అందుకున్న బ్రహెయిన్ కోస్ట్‌గార్డు బృందాలు ఘటనాస్థలికి చేరుకు సహాయక చర్యలు చేపట్టాయి. కానీ లాభం లేకుండాపోయింది. తోట శ్రీనివాస్ మృతిపై ఏంఎసీ సంస్థ యాజమాన్యం సంతాపం ప్రకటించింది. అతని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.

## పోచారం గ్రామంలో రేషన్ దుకాణం ప్రారంభం

**కామారెడ్డి,జూలై6(జై భీమ్ న్యూస్):**

కామారెడ్డి జిల్లా పెద్దకొడప్గల్ మండలంలోని పోచారం గ్రామంలో నూతన రేషన్ బియ్యం దుకాణాన్ని సోమవారం తహసీల్దార్ రాజశేఖర్,ఎంపీడీవో అభినవ్ చందర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు అర్హులైన ప్రతీ లబ్దిదారునికి సకాలంలో పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని డీలర్‌కు సూచించారు. రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ప్రజలకు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో రేషన్ దుకాణం ప్రారంభం కావడంతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ పటేల్, ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు శామప్ప పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్టు నరికిన వారికి జరిమానా

**నిజామాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్):**

హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగాయి. అయితే కొందరు వ్యక్తులు విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని కారణంతో మరికొందరు చెత్తను వారికి చేనుకు కంచె వేసుకుంటున్నారు. ఈ క్రమంలో పెరిగిన చెట్లు నరికి కంచవేశారు.. విషయం తెలుసుకున్న పందిమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ స్పందించి చెట్లు నరికిన ఒకరికి రూ. 2వేలు, మరొకరికి రూ.1000 జరిమానా విధించారు. ఎవరైనా రోడ్డుకు ఇరువైపుల నాటిన చెట్లను నరికితే వారిపై కేసులు నమోదు చేయించి చర్యలు తీసుకుంటామని కార్యదర్శి, సర్పంచ్ గోవింద్ తెలిపారు.

## చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

### అయోధ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్

**అయోధ్య,జూలై6(జై భీమ్ న్యూస్):**

అయోధ్య విరాళాల చోరీ ఘటన నేపథ్యంలో శ్రీ రామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియమితులయ్యారు. చంపత్ రాయ్ రాజీనామాను ఆమోదించిన ట్రస్టు.. ఆయన స్థానంలో తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని ట్రస్టు కోశాధికారి గోవింద్ గిరి మీడియాకు వెల్లడించారు. అయోధ్య విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి రావడంతో నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం నుంచి దాదాపు 3 గంటలకు పైగా కొనసాగిన ఈ సమావేశానికి ట్రస్ట్ ఛైర్మన్ నృత్యగోపాల్ దాస్‌తో పాటు తొమ్మిది మంది శాశ్వత సభ్యుల్లో ఏడుగురు హాజరు కాగా.. చంపత్ రాయ్, మిశ్రా మాత్రం హాజరు కాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం అనంతరం గోవింద్ గిరి మాట్లాడుతూ.. ఆలయంలో చోరీకి గురయ్యాయని చెబుతున్న విలువైన వస్తువులన్నింటినీ ప్రదర్శిస్తామన్నారు. చంపత్ రాయ్‌ను సమర్థిస్తూ.. తన దృష్టిలో ఆయన నిష్కళంకుడు అన్నారు. ఆలయ ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రశంసించారు. విరాళాల చోరీకి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సనాతనంపై ఆకస్మికంగా ప్రేమను ప్రదర్శిస్తున్న వారు హిందువులను విభజించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే, ఈ కేసులో దోషులుగా తేలిన వారికి తగిన శిక్షలు ఉంటాయని తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కృష్ణమోహన్ తెలిపారు. ఈ ఘటనతో తమ ప్రతిష్ఠ దెబ్బతిందన్న ఆయన.. ట్రస్టీలందరూ భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, ట్రస్టు లక్ష్యాలకు అనుగుణంగా విరాళాలను సమర్థంగా నిర్వహించేలా కృషిచేస్తారని తెలిపారు.

## కాజీపేటలో అనూహ్య ఘటన

### వీడియో కాల్‌లో చూపి వ్యక్తి ఆత్మహత్య

**వరంగల్,జూలై6(జై భీమ్ న్యూస్):**

కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో తీవ్ర కలకలం రేపే ఘోర సంఘటన వెలుగుచూసింది. మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి తన భార్యకు మొబైల్‌లో వీడియో కాల్ చేసి, తానేం చేయబోతున్నాడో లైవ్‌లో చూపిస్తూ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళ్ళెదుటే భర్త ప్రాణాలు కోల్పోవడాన్ని చూసి సదరు భార్య, కుటుంబ సభ్యులు తీవ్ర షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వరంగల్ ప్రాంతానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ రాజేష్ నాయక్ (45) గా గుర్తించారు. గత కొంతకాలంగా రాజేష్ నాయక్ కుటుంబంలో ఆస్తి పంపకాల విషయమై తీవ్రస్థాయిలో మనస్పర్థలు, ఆస్తి తగాదాలు నడుస్తున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఈ వ్యవహారం సర్దుమణగకపోవడంతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి కూడా ఆస్తి పంపకాల విషయమై భార్యతో రాజేష్ నాయక్‌కు తీవ్ర వాగ్వాదం జరిగింది.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఆగ్రహంతో ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయారు. ఇంట్లోంచి నేరుగా కాజీపేట రైల్వే ట్రాక్ సమీపానికి చేరుకున్న రాజేష్ నాయక్.. రాత్రి వేళ తన భార్యకు స్మార్ట్‌ఫోన్ ద్వారా వీడియో కాల్ చేశారు. తాను ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు భార్యకు చెబుతూ.. కదిలివస్తున్న రైలు కింద పడి క్షణాల వ్యవధిలో తనువు చాలించారు. ఫోన్ కట్ చేసే లోపే ఈ ఘోరం జరిగిపోవడంతో భార్య కేకలు వేస్తూ బంధువులకు సమాచారం అందించారు. ఈ లోగా సమాచారం అందుకున్న రైల్వే రక్షక దళం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాల వల్ల ఒక నిండు ప్రాణం ఇలా అర్ధాంతరంగా రైలు పట్టాలపై బలికావడం స్థానికంగా తీవ్ర శోకాన్ని నింపింది. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న లెనిన్ బృందం

**తిరుమల,జూలై6(జై భీమ్ న్యూస్):**

లెనిన్ సినిమా విడుదల సందర్భంగా అక్కినేని నాగార్జున, అమల, అఖిల్, సునీల్, ఫిలిం ప్రొడ్యూసర్ నాగవంశీ, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండలపంలో వేదా ఆశీర్వచనం అనంతరం శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## కన్నెపల్లి పంపు ప్రారంభించాలి

హైదరాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చర్యల వల్లే రాష్ట్రంలో వరి భారీగా పండుతోందని ఆ పార్టీనేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. మేడిగడ్డ అనేది కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న అంశమని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. ఎందుకు భారీగా పండలేదు కన్నెపల్లి పంపుహౌస్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల్లో నీరు నింపాలి. పూర్తిగా నింపకపోయినా.. పాక్షికంగానైనా నింపాలి. ఇసుక మాఫియాను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన





**ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ**
**గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్**
**ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు**

**న్యూఢిల్లీ,జూలై6(జై భీమ్ న్యూస్):**

ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

## వరంగల్ అడ్మిన్ డీసీపీ రాయల ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ

**జై భీమ్ టీవీ సేవలను అభినందించిన అడ్మిన్ డీసీపీ యువత లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపు**

**వరంగల్(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు గారిని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుమారు గంటపాటు మీడియా పాత్ర, సమాజాభివృద్ధి,యువత భవిష్యత్తు,రాజ్యాంగ విలువలు, ప్రజా చైతన్యం, సామాజిక బాధ్యత వంటి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వరంగల్ జిల్లా నుంచి ప్రారంభమైన జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజానికి నిష్పక్షపాత వార్తలు, సామాజిక న్యాయం, ప్రజా సమస్యలు, రాజ్యాంగ విలువలు, ప్రజా చైతన్య కార్యక్రమాలను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరవేస్తున్న కృషిని అడ్మిన్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు అభినందించినట్లు డాక్టర్ బరిగెల శివ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, "భవిష్యత్తులో గొప్ప నాయకుడిగా ఎదగాలంటే ఈరోజే లక్ష్యం నిర్దేశించుకుని దాని వైపు ధైర్యంగా అడుగులు వేయాలి. కష్టపడే తత్వం, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉన్నవారిని ఎలాంటి పరిస్థితులైనా అడ్డుకోలేవు. పదవులు తాత్కాలికం... కానీ ప్రజల ప్రేమ, గౌరవం శాశ్వతం. ప్రజల కోసం పనిచేసే నాయకుడే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు. ప్రతి యువకుడు పెద్ద కలలు కనాలి, ఆ కలలను నిజం చేసేందుకు నిరంతరం శ్రమించాలి. లక్ష్యంపై అంకితభావంతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సొంతమవుతుంది" అని అన్నారు. జై భీమ్ టీవీ సమాజ హితం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం తన మీడియా ప్రస్థానాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం డీసీపీ రాయల ప్రభాకర్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ప్రజా చైతన్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## పోలవరం సముద్ర తీరంలో మత్స్యకారుల గల్లంతు

**నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో మంత్రి అచ్చన్న సమీక్ష**

**అమరావతి,జూలై6(జై భీమ్ న్యూస్):**

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో పడవ బోల్తా ఘటనలో మత్స్యకారుల గల్లంతుపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. సోమవారం గల్లంతైన మత్స్యకారుల గాలింపు చర్యలపై నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో సమావేశమై చర్చించారు. గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా తిరిగి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రెండో రోజూ ప్రత్యేక నౌక, రెస్క్యూ బోటు, హెలికాప్టర్‌తో నేవీ, కోస్ట్ గార్డు సంయుక్త గాలింపు కొనసాగుతోందని మంత్రికి అధికారులు తెలిపారు. కారి చిన్న ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగిలిన ఆరుగురు మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగిస్తున్నామన్నారు. కారి చిన్నను విశాఖ ఫిషింగ్ హార్బర్‌కు కోస్ట్ గార్డు తీసుకురానుంది. గల్లంతైన వారిలో కారి గంగయ్య, అమర అప్పలరాజు, కారి సితోడు, మేడ చిన అమ్మోరు, కారి చిన్నయ్య, రాగుతూ బండియ్యలు ఉన్నారు.

## వరంగల్ ప్రజలకు వరంలా దొరికిన మహిళ ఐపీఎస్ అధికారి

వరంగల్ సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్

ప్రజలను రక్షించడంలో అపారమైన శక్తి సామర్థ్యం కనపరచగలరు

శాంతి భద్రతలను కాపాడడంలో తనకు తనే సాటి

మహిళా సిపీగా వారం రోజుల్లోనే తన మార్క్ చూపిస్తున్నారు

పోరాటాల గడ్డలో రాణి రుద్రమ రూపం దాల్చనున్నారు

మంచికి మంచి చెడుకు చెడు ఎక్కడ తగ్గని మహిళా సీపి పరిపాలన

సిపి శ్వేతా రెడ్డి ఐపీఎస్ ను కలిసిన ప్రత్యేక సందర్భంలో డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

వరంగల్ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం దశాబ్ద కాలం తర్వాత వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళా సిపిగా బాధ్యతలు చేపట్టిన నూతన పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేతా రెడ్డి ఐపీఎస్ తన హోదాకు తగిన విధంగా సంపూర్తిగా న్యాయం చేయగలరని బలమైన విశ్వాసాన్ని వరంగల్ ప్రజలు కనపరుస్తున్న సందర్భంలో వరంగల్ ప్రాంత రక్షణ కోసం తనంటే ఏమిటో నిరూపించడానికి నూతన సిపి ప్రత్యేకంగా నిల్వనున్నారని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ప్రత్యేక సందర్భంలో డాక్టర్ బరిగెల శివ స్పందిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మహిళా అధికారిగా మొదటిసారి కలవడంలోనే తన మాటల్లో ఎంతో విశ్వాసభరితమైన ధైర్య సాహసాలు కనిపించాయని అభినందించారు వరంగల్ ప్రజలు భిన్నమైన అభిప్రాయాలతో దృఢమైన మేధస్సు బలమైన ఉద్యమాలతో శక్తివంతమైన రాజకీయాలతో ఉంటారని ముందస్తుగానే పసిగట్టిన నూతన సిపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహిళా సిపిగా తన ప్రతాపాన్ని తన నిజాయితీని తన సేవా మార్గాన్ని తన హోదా తగ్గట్టుగా నిరూపించి తీరుతారని బలమైన నమ్మకం నాతో పాటు ప్రతి జర్నలిస్టుకి కలుగుతుందని విశ్వసించారు.అదే సందర్భంలో 10 సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవనం త్వరలో ప్రారంభం కావడానికి సీపి శ్వేతా రెడ్డి తక్షణ చర్యలు చేపట్టబోతున్నారంటూ విశ్వాసాన్ని ప్రకటించారు.వరంగల్ పోలీస్ వ్యవస్థలో ప్రత్యేకంగా సాగుతున్న చర్చలో భాగంగా భూకబ్జాదారులపై ఉక్కు పాదం మోపబోతున్నట్లు పోలీసు వర్గాల్లో జరుగుతున్న విస్తృతమైన చర్చను వరంగల్ ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు.మహిళా రక్షణకు విద్యార్థుల రక్షణకు వృద్ధుల రక్షణకు,రైతుల రక్షణకు కార్మికుల రక్షణకు ప్రత్యేకమైన కార్యాచరణతో ముందుకు సాగబోతున్న ఉన్నతమైన మనోభావాలు కలిగిన మహిళా సిపికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు**
**ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు**
**టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి**
**మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూలై6(జై భీమ్ న్యూస్):**

దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్-ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే పక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ÷-లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేర్ని నానిలా పార్టీలు మారలేదు

**మంత్రి సత్యకుమార్ కౌంటర్**

**అనంతపురం,జూలై6(జై భీమ్ న్యూస్) :**

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటారంటూ వ్యాఖ్యానించారు. 'నేను పార్టీలు మారే అవకాశవాదిని కాదు.. నాని అవకాశం కోసం పార్టీలు మారుతాడు. నా రక్తంలోనే కాషాయం ఉంది. ఒక మంత్రిగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోను అని హెచ్చరించారు. జగన్‌ను నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ తిట్టలేదు.. ఆయన వ్యతిరేక సిద్ధాంతాలపైనే మాట్లాడుతాను. సంకీర్ణ ప్రభుత్వంలో నేను మంత్రిని' అని చెప్పుకొచ్చారు. జగన్ ఒక నిలకడ లేని మనిషి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతి తొందర్లోనే పూర్తి అవుతుందన్నారు. రాజధానిపై జగన్ మాట్లాడటం చూస్తే అవగాహనా లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొన్ని చోట్ల మార్పు రావాల్సి ఉందని.. దానిపై కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# ఇరుముడితో బిజీ..అయినా కొత్త సినిమాపై దృష్టి

### శ్రీవిష్ణుతో కలసి మల్టీస్టారర్ కోసం రవితేజ యత్నం




మాస్ మహారాజా రవితేజ వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకులను అలరించిన ఆయన, ఇప్పుడు మరోసారి బిజీ షెడ్యూల్‌తో అభిమానులకు వరుస సినిమాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నటిస్తున్న ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామా 'ఇరుముడి' చివరి దశ షూటింగ్‌లో ఉండగానే, మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాజా రాజా చోర' ఫేమ్ దర్శకుడు హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ ఓ వినోదాత్మక చిత్రంలో నటించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలో టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు కూడా కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. హసిత్ గోలి శైలికి తగ్గట్టుగా హాస్యం, వినూత్న కథనం ప్రధాన బలాలుగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెలలో పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించి, వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇరుముడి' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల మేళవింపుగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి కట్టు.. శబరిమల ఎక్కు' పాటకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులను ఈ పాట బాగా ఆకట్టుకుంది. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి రచించిన సాహిత్యం, గాయకుడు అనంతు ఆలపించిన తీరు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# 10న విడుదలవుతున్న లెనిన్

### ఓటిటి హక్కులు దక్కించుకున్న జీ

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకడు టాలీవుడ్ నటుడు అక్కినేని అఖిల్. ఈ సారి ఎలాగైనా హిట్టు కొట్టాలని మేకోవర్ మార్చుకుని లాంగ్ గ్యాప్ తర్వాత 'లెనిన్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ జులై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ చెప్పిన మాటలు లెనిన్ గ్రాండ్ సక్సెస్ అవడం పక్కా అని ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఇదిలా ఉంటే సినిమా థియేటర్లలోకి రాకముందే అప్పుడే ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. లెనిన్ పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టెలివిజన్ నెట్‌వర్క్ జీ దక్కించుకుంది. జీ నెట్‌వర్క్ లెనిన్ మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను దక్కించుకుంది. థియాట్రికల్ రన్ తర్వాత జీ5లో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఆయా ఎ÷-లాట్‌ఫాంలలో విడుదల తేదీలపై మేకర్స్ థియాట్రికల్ రిలీజ్ తర్వాత క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లెనిన్ టైటిల్ గ్లింప్స్ మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనున్నట్టు హింట్ ఇచ్చేసింది.




# నాగార్జున వందో సినిమాలో టబూ






### నెగెటివ్ షేడ్‌లో ఉంటుందుంటూ ప్రచారం

టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న 100వ సినిమాపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున, తన మైలురాయి చిత్రం కింగ్100 కు సంబంధించిన అధికారిక అప్‌డేట్‌ను జూలై 10 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటివరకు చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ టబూ కీలక పాత్రలో కనిపించనున్నట్లు, అంతేకాదు ఆమె ఈసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న ప్రధాన ప్రతినాయక పాత్రను పోషించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. గతంలో నాగార్జున, టబూ కలిసి నటించిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీక్రి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే ఈసారి కూడా ఇద్దరూ జంటగా కనిపిస్తారని చాలామంది భావించారు. అయితే తాజా ప్రచారం ప్రకారం, టబూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా కాకుండా నాగార్జునకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకురాలి పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఈ వార్త నిజమైతే, ఇద్దరూ తొలిసారి పూర్తిగా భిన్నమైన పాత్రల్లో తలపడే అవకాశం ఉంటుంది. తండ్రి-కూతురు మధ్య సాగే భావోద్వేగ కథ ఈ సినిమాకు ప్రధాన బలంగా ఉండనుందని టాక్. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తుండగా, యువ నటి సుష్మిత భట్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించేందుకు మేకర్స్ ఇప్పటికే పలుమాసాలుగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. టైటిల్, నటీనటులు, ఫస్ట్ లుక్, షూటింగ్ అప్‌డేట్స్ వంటి కీలక విషయాలపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నిర్మాతగా ప్రదీప్ రంగనాథ్ కొత్త అవతారం

వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమిళ యువ నటుడు, దర్శకుడు ప్రదీప్ రంగనాథ్ ఇప్పుడు నిర్మాతగా అవతారం ఎత్తబోతున్నారు. లవ్ టుడే, డ్రాగన్ వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళు సాధించిన ఆయన, ఇటీవల విడుదలైన సినిమాతో మాత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయారు. ఈ సినిమా నిరాశపరిచినప్పటికీ ప్రదీప్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నటుడు, దర్శకుడు, కథా రచయిత, గేయ రచయితగా తన ప్రతిభను చాటుకున్న ప్రదీప్ రంగనాథన్.. ఇప్పుడు నిర్మాతగానూ అడుగుపెడుతున్నారు. తాజాగా పీఆర్ షో అనే సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఆయన, ఆ బ్యానర్‌పై తొలి చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో 'ప్రేమలు', 'డ్యూడ్' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మమిత బైజు కథానాయికగా నటిస్తోంది. దర్శకుడిగా పేరు తెచ్చుకుని, ప్రస్తుతం నటుడిగానూ రాణిస్తున్న అశ్వత్ మారిముత్తు కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఈ సినిమాతో అనామిక మహి వెండితెరకు పరిచయం కానుండగా, తెలుగు నటుడు శివాజీ సొంటినేని, నటి స్వాసిక ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ 'ది ఆల్ఫా యూనిట్'. ఆరుగురు యువ దర్శకులతో ఫిల్మ్‌మేకింగ్ చేయడం. విశాల్ టీఆర్, యశ్ వి, నరేన్ సౌదా, చాణక్యన్ ఆర్, ధనుష్ కుమార్, ఇళంపరితి ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించనున్నారు. ఈ వినూత్న ప్రయత్నం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి కథను స్వయంగా ప్రదీప్ రంగనాథన్ అందించగా, యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. సినిమా ప్రకటన సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇందులో నటీనటులు, సాంకేతిక బృందాన్ని పరిచయం చేస్తూ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారు. నిర్మాతగా ప్రదీప్ రంగనాథన్ ప్రారంభిస్తున్న ఈ కొత్త ప్రయాణం ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.




# డ్రాగన్ మూవీలో పవర్‌ఫుల్ రోల్‌లో ఎన్టీఆర్

### ఫ్యాన్స్ కోసం భారీ యాక్షన్ ఎపిసోడ్ ప్లాన్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ , సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఈ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్ కోసం నందమూరి అభిమానులతో పాటు యావత్ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా, వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలబోసి వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమా అప్‌డేట్స్ కోసం వేచి చూస్తున్న ఫ్యాన్స్‌కు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఒక అదిరిపోయే యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో వచ్చే ఇంటర్వెల్ బ్లాక్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్లలో సీట్ల నుంచి లేచి నిలబడేలా చేస్తాయని సమాచారం. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, వారిని పూర్తిగా దృష్టిలో పెట్టుకుని ప్రశాంత్ నీల్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేశారట. ఈ ఇంటర్వెల్ ÷ట్‌లో తారక్ విధ్వంసక నటన, సరికొత్త యాక్షన్ స్టంట్స్ నెక్స్ లెవెల్‌లో ఉండబోతున్నాయని టాక్. గతంలో ప్రశాంత్ నీల్ సినిమాల్లోని ఇంటర్వెల్ సీన్స్ ఎంతటి సంచలనం సృష్టించాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఎన్టీఆర్‌తో అంతకుమించిన భారీ యాక్షన్ విందును ఆయన సిద్ధం చేస్తున్నట్లు వినికిడి. ఇక ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్‌లో కథలోని అనేక కీలక పాత్రలను ప్రశాంత్ నీల్ పరిచయం చేసినప్పటికీ, అసలు కథకు మూలమైన మెయిన్ కాన్‌ఫ్లిక్ట్‌ను మాత్రం రివీల్ చేయకుండా చాలా సస్పెన్స్‌గా ఉంచారు. ఈ మెయిన్ కాన్‌ఫ్లిక్ట్ చుట్టూ తిరిగే కథాంశంలోనే హీరోయిన్ కృతి సనన్ క్యారెక్టర్ కూడా ఎంట్రీ ఇస్తుందని తెలుస్తోంది. కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన ట్రాక్‌లో ఆమె పాత్ర కనిపించబోతుండటంతో, సినిమాలో కృతి సనన్ పాత్ర ప్రాధాన్యతపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమా అనగానే అందరికీ ఫుల్ బ్లాక్ అండ్ గ్రే షేడ్ ఫ్రేమ్స్, డార్క్ థీమ్స్ మాత్రమే ఎక్కువగా గుర్తుకొస్తాయి. కానీ ఎన్టీఆర్ 'డ్రాగన్' విషయంలో ఆయన తన రూట్ మార్చినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ క్రేజీ చిత్రాన్ని వచ్చే ఏడాది జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

